విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 29, ఆగస్టు 2025

ఎస్సీ కాలనీలో నీటి ఎద్దడి

విశాలాంధ్ర - నార్పల : మండల పరిధిలోని నడిమిదొడ్డి గ్రామ ంలోని ఎస్సీకా లనీలో గత రెండు నెలలుగా నీటి సమ స్య ఏర్పడి కాలనీ వాసులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా చూస్తామని సమావేశాల్లో చెప్తున్న మండల స్థాయి అధికారులు గత రెండు నెలలుగా ఎస్సీ కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నా మరమ్మతులు చేపట్టిన దాఖలాలు లేవు.కాలనీలో దాహం కేకలు గత రెండు నెలల నుంచి పంచా యతీ బోరులో నీటిమట్టం తగ్గడంతో గ్రామంలో తాగునీరు దొరక్క గ్రామస్తులు వ్యవసాయ పొలాల వెంట పరుగులు తీస్తున్నారు.ప్రభుత్వ అధికారులు స్పందించి గ్రామానికి ట్యాంకర్లతో నీరు సరఫరా చేసి తాత్కాలికంగా సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పింఛన్ల పంపిణీకి సన్నద్ధం కావాలి

విశాలాంధ్ర - అనంతపురం : ఎన్టీఆర్ భరోసా పథకం కింద సెప్టెంబర్ 1వ తేదీన పింఛన్ల పంపిణీ చేసేందు కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంత పురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్ల పంపిణీకి సంబంధించిన, సివిల్ సప్లయిస్ సన్నద్ధతపై డిఆర్డీఏ పిడి శైలజ, ఎల్డిఎం, జడ్పి సిఈఓ, డిఎస్ఓ, ఆర్డీఓలు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, బ్యాంకు నోడల్ అధికారులు, మున్సి పల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, ఏపిఎంలు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భ ంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద సెప్టెంబర్ 1వ తేదీన తేదీన ఉదయం 7గంటలకి పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్ల ను పంపిణీ చేయాలన్నారు. పింఛన్ల పంపిణీ కోసం 30వ తేదీకల్లా బ్యాంకుల నుంచి నగదు విత్ డ్రా చేసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి బ్యాంకర్లతో మానిటర్ చేసి ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. లబ్ధిదారులకు నమస్కారం చేస్తూ మంచి మాటలతో గౌరవంగా పలకరించి ఆడియో వినిపించి పెన్షన్లను అందజేయాలన్నారు. పింఛన్ల పంపిణీకి సన్నద్ధ తపై ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు శుక్రవారం మండల ప్రత్యేక అధికారులు, సచివాలయ ఉద్యోగు లతో సమావేశం నిర్వహించాలన్నారు. పెన్షన్ల పంపిణీ కోసం కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీ దుర్వినియోగం జరిగితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పెన్షన్ల పంపిణీకి సంబంధించి ఐవిఆర్ఎస్ కాల్స్ ఫీడ్ బ్యాక్ ప్రతినెల రావడం జరుగుతుందని, అందులో నెగటివ్ ఫీడ్ బ్యాక్ రాకుండా జాగ్రత్తగా పెన్షన్లను పంపిణీ చేయాలన్నారు. ముందస్తుగానే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి పెన్షన్ల పంపిణీ చేపట్టేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. దీర్ఘకాలిక సెలవులో వెళ్లిపోయిన సచివాలయ ఉద్యోగులకు సంబంధించిన నివేదిక అందించాలన్నారు. సివిల్ సప్లయిస్ సంబంధించి అన్ని ఎఫ్.పి షాపులకు పెండింగ్ లేకుండా రేషన్ సరుకులను వెంటనే అందజేయాలన్నారు. 65 సంవత్సరాలు పైబడిన వారికి, వికలాంగులకు, మంచానికే పరిమితమైన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసే ప్రకియను పూర్తి చేయాలన్నారు. ఒకటో తేదీన ఎఫ్.పి షాపుల ద్వారా రేషన్ పంపిణీ చేసేలా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.

ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సమావేశం నీరుగారుస్తున్న ఎంపీడీవో

విశాలాంధ్ర - గుంతకల్లు : మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ పౌర హక్కులపరిరక్షణ ,అత్యాచారం నిరోధక చట్టం సమావేశం జరిగింది. ఈ సమావేశం మూడు నెలలకు ఒక్కసారి సమావేశం ప్రభుత్వం ఏర్పాటు చేసింది. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి గుంతకల్ ఆర్డిఓ శ్రీనివాసులు, డిఎల్‌డిఓ విజయలక్ష్మి, ఎంపీడీవో నాగభూషణం పాల్గొన్నారు. ఈ సమావేశానికి డివిజన్ అధికారులు,మండల అధికారులు పాల్గొనాల్సి ఉంది కానీ కొన్ని శాఖలు మాత్రమే పాల్గొన్నా యి. మిగతా శాఖల వారు గైరానా అయినారు. ఈ విష యంపై ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ నాయకులు హరి ప్రసాద్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ మీటింగ్లకి డివిజన్ అధికా రులు రాకపోవడం చాలా బాధాకరమని, అలాగే ఎంఈఓ లు 14 మంది రావాల్సి ఉండగా గుంతకల్ ఎంఈఓ మాత్రమే హాజరయ్యాడు మిగతా డివిజన్లో ఎంఈఓలు మిగతా అధికారులు పాల్గొనలేదని ఆయన ఆవేదం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఆర్డీవో శ్రీనివాసులు ఎంపీడీవోను అడగగా వారికి నేను సమాచారం ఇవ్వలేదనీ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంతకల్ ఎమ్మార్వో రమాదేవి,పామిడి పెద్దవడుగూరు ఉరవకొండ ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు, గుత్తి గుంతకల్ ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు, వన్టౌన్ సిఐ మనోహర్, కసాపురం రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ రాజకీయ కుట్రను దివ్యాంగులు నమ్మొద్దు

విశాలాంధ్ర - శింగనమల : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేవలం రాజకీయ లబ్ధి కోసం దివ్యాంగులను అస్త్రంగా ఉపయోగించి కూటమి ప్రభుత్వంపై అబద్ధపు ప్రచారం చేస్తున్నారని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అన్నారు. నియోజకవర్గంలోని శింగన మల, బుక్కరాయసముద్రం, గార్లదిన్నె, నార్పల, పుట్లూరు, ఎల్లనూరు, మండలాల ఎంపీడీవోలతో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ప్రత్యేక రివ్యూ నిర్వహించి అవసరమైన దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగులను పక్కదారి పట్టిస్తూ వైసీపీ నాయకులు అనవసరమైన రాద్ధాంతం చేయడం సిగ్గుచేటని పేర్కొ న్నారు. గత వారం రోజులుగా ప్రతిరోజూ దివ్యాంగులను మభ్యపెట్టి, ప్రభుత్వ కార్యాలయాల వద్దకు తీసుకువెళ్లి రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించడం తగదని తెలిపారు. ప్రజలు ఈ కుట్రలను నమ్మరాదని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దివ్యాంగులకు దిశానిర్దేశాలు చేశారు. ఏ అర్హుడికీ అన్యాయం జరగదని, ఇది కేవలం తాత్కాలిక నిలుపుదల మాత్రమేనని, 60 సంవత్సరాలు పైబడిన వారికి వృద్ధాప్య పెన్షన్ ఇవ్వబడుతుందన్నారు. వితంతువులకు వితంతు పెన్షన్ అందుతుంది. 18 సంవత్సరాలలోపు పిల్లలకు ఎటువంటి పెన్షన్ అనర్హత ఉండదు. తాత్కాలిక వికలాంగత్వం40శాతం పైగా ఉన్నవారికి కూడా పెన్షన్ లభిస్తుంది. నోటీసులు అందుకున్న వారిలో నిజమైన అర్హులు ఉంటే వారికి వెరిఫికేషన్ అవకాశం ఇవ్వబడుతుంది. అర్హత నిరూపితమైతే వారికి తప్పకుండా పెన్షన్ కొనసాగుతుందని, అందువల్ల దివ్యాంగులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. వైసీపీ నాయకుల అసత్య ప్రచారాలను నమ్మద్దని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని విజ్ఞప్తి చేశారు.

పశువుల వ్యర్థాలతో ఇక్కట్లు

విశాలాంధ్ర - బొమ్మనహాల్: మండలంలోని కళ్ళుహాలగ్రామంలో ప్రధాన రహ దారికి ఆనుకుని పశువుల వ్యర్థాలు వేస్తుండటంతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. దుర్గంధంతో ముక్కు మూసుకోవాల్సి వస్తుందని, వర్షం పడితే అవస్థలు తీవ్ర మవుతున్నాయని వాపోతున్నారు. పాఠశాలకుసమీపంలోనే పరిస్థితి ఇలా ఉన్నా కనీసం ఉద్యో గులు పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. ఈ సమస్యపై ఎంపీడీవో విజయభాస్కర్ మాట్లాడుతూ.. వ్యర్థాలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని కార్యదర్శిని ఆదేశం చినట్లు తెలిపారు.

అండర్ డ్రైనేజీలో చెత్తా చెదారం వెయ్యొద్దండి

విశాలాంధ్ర - తాడిపత్రి : అండర్ డ్రైనేజీలోకి చెత్తాచెదారం వెయ్యొద్దండని 30వ వార్డు కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున ప్రజలకు సూచించారు. గురువారం పట్టణంలోని 30వ వార్డు, భగత్ సింగ్ నగర్లో ఎస్టిపి-టుకు వెళ్లే అండర్ డ్రైనేజ్ బ్లాక్ ఐ రోడ్డుపై మురుగునీరు ప్రవహిస్తూ ఉండడంతో కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున సంబంధిత మున్సిపల్ అధికారులకు సమస్యను తెలియజేసి సమస్యను పరిష్కరిం చారు. ఈ సందర్భంగా కొత్తపల్లి మల్లికార్జున మాట్లాడుతూ ప్రజలు అండర్ డ్రైనేజీలోకి కేవలం నీటిలో కరిగే పదార్థాలు మాత్రమే వేయాలి. ఏ ఇతరత్రా పదార్థాలు అండర్ డ్రైనేజీలో వేసినచో అండర్ డ్రైనేజి బ్లాక్ అయ్యి మురుగునీరు వెళ్లకుండా తమ ఇంటి ముందరే డ్రైనేజీ సమస్య మొదలవుతుంది. కావునా ప్రతి ఒక్కరు అండర్ డ్రైనేజీలోకి ఎటువంటి చెత్తా, చెదారం వేయకుండా జాగ్రత్తలు పాటిస్తే మన కాలనీలలో డ్రైనేజీ సమస్య ఉండదని, ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఎగ్ కార్ట్ బండి అందజేత..

విశాలాంధ్ర-గుంతకల్లు: మండలంలోని నక్కనదొడ్డి గ్రామంలో తులసి మహిళా సంఘం సభ్యురాలుకి జి.శశికళకి ఎగ్ కార్ట్ బండి, సామగ్రిని గుంతకల్లు ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల్లో పౌష్టికాహారాన్ని పెంపొందించే ఉద్దేశంతో కోడిగుడ్డు, కోడిగుడ్డుతో చేసే ఇతర వంటకాలను ప్రోత్సహించే కొరకు సంఘ సభ్యురాలు జీ శశికళకి ఎగ్ కార్ట్ సామగ్రినంత ఉచితంగా అందజేయడం జరిగిందని ఈ సామాగ్రి మొత్తం విలువ రూ.50 వేలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామన్న చౌదరి, జడ్పీటిసి కదిరప్ప సొసైటీ చైర్మన్ మస్తానప్ప, ఇతర ప్రజా ప్రతినిధులు ఏపీఎం గుణ స్వామి, సీసీ అనిత పాల్గొన్నారు.

ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వివిధ రూపాల్లో గణనాథుడు మండపాల్లో కొలువుదీరాడు. స్థానిక ఇందిరానగర్ సమీపంలో లంబోదర ఉత్సవ సమితి ఆధ్వర్యంలో 61 కేజీల భారీ లడ్డూను కమిటీ సభ్యులు తయారు చేయించారు. లడ్డూకు గవిమఠంలో ప్రత్యేక పూజలు చేసి, ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో ఉంచి పట్టణ పురవీధుల్లో మేళతాళాల మధ్య ఊరిగించారు. ఉరవకొండలో భారీ లడ్డూను ఏర్పాటు చేయడం ఇదే మొదటిసారి. స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం సమీపంలో ఏర్పాటుచేసిన పూసల వినాయక విగ్రహం భక్తులను ఆకట్టుకున్నది ఐదు మంది కళాకారులు 35 రోజులుగా శ్రమించి 40 వేల ముత్యాల పూసలతో పర్యావరణానికి అనుగుణంగా విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. తో పాటు ఉరవకొండ పట్టణంలో వినాయక విగ్రహాలను భక్తిశ్రద్ధలతో ఏర్పాటు చేశారు.

ఘనంగా విద్యుత్ ఉద్యమ అమరవీరుల వర్ధంతి

విశాలాంధ్ర- తాడిపత్రి: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్, సిపిఎం నాయకుల ఆధ్వర్యంలో 2000 సంవత్సరంలో ఆగస్టు 28వ తారీఖున ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేక ప్రదర్శనలో సహిద్ చౌక్, బషీర్బాగ్, వద్ద పోలీసు కాల్పులలలో అసువులు బాసిన కామ్రేడ్ రామ కృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి అమరవీరుల 25వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. మొదటగా అమరవీరుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. రజక వృత్తిదారుల సమైక్య సంఘం నియోజకవర్గ కార్యదర్శి సాలవేముల సూరి, శ్రీనివాసులు యాదవ్ పాల్గొన్నారు.

రాగి వైరును దొంగలించిన దుండగులు

విశాలాంధ్ర-బెలుగుప్ప: విద్యుత్ సరఫరా చేసే డిపిని గుర్తు తెలియని దుం డగులు పగలగొట్టి దానిలో ఉన్న రాగి వైరును ఎత్తుకెళ్లిన సంఘటన మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో రైతు దొడగట్ట కృష్ణప్ప తోటలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. రైతు కిష్టప్ప మాట్లాడుతూ నరసాపురంలో తోటను సాగు చేసుకుంటున్నాను యధావిధిగా గురు వారం ఉదయం తోటలోకి వెళ్ళగా అక్కడున్న విద్యుత్ సరఫరా చేసే డిపిని పగలగొట్టి దానిలో ఉన్న రాగి వైరను ఎవరో గుర్తుతెలియని దుండగులు ఎత్తుకెళ్లారన్నారు. బెలుగుప్ప పోలీస్ స్టేషన్‌కు వచ్చి రైతు దోడ గట్టు కిష్టప్ప ఫిర్యాదు చేశాడు.

రోడ్లపై చెత్తను తొలగించండి

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని పోరాట కాలనీ, 11వ వార్డులో రోడ్లపై పారుతున్న మురుగును తొలగించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి మున్సిపల్ కార్యాలయం వద్ద గురువారం నిరసన తెలియజేసి మున్సిపల్ మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిరంజీవి యాదవ్ మాట్లాడుతూ పోరాట కాలనీ, 11వ వార్డు నందు సైడ్ కాల్వలు సరిగా లేక మురుగు నీరు రోడ్లపై పారుతోందని, గత కొద్దిరోజుల క్రిందట సిపిఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపినా మున్సిపల్ కమిషనర్ స్పందిం చలేదని మండిపడ్డారు. కావున ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పోరాట కాలనీలోని డ్రైనేజీ వ్యవస్థను మరమ్మత్తులు చేయాలని మున్సిపల్ కమిషనర్ ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పలు రూపాలలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు నాగేంద్ర, అబ్రహం, రత్నమయ్య, సావిత్రమ్మ, శ్రీనివాసులు, పాతీమా, రజియా, బాబాయ్య, రంగస్వామి పాల్గొన్నారు.

విద్యుత్ అమర వీరులకు నివాళులు

విశాలాంధ్ర-కూడేరు: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని బషీర్ బాగ్‌లో జరిగిన విద్యుత్ ఛార్జిలను తగ్గిం చాలని సేసిన పోరాటంలో తుపాకీ తూటలకుబలైన అమర వీరుల నాయకుల చిత్ర పటాలకు సిపిఎం పార్టీ ఆఫీసు నందు విద్యుత్ పూలహారం వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.కృష్ణమూర్తి మాట్లాడుతూ పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని 2000 సంవత్సరం ఆగస్టు 28వ తేదీన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోని బషీర్బాగ్ లో జరిగిన పోరాటంలో తుపాకీ తూటాలకు బలైన కామ్రేడ్ బాలస్వామి రామకృష్ణ విష్ణువర్ధన్ రెడ్డి చిత్రపటాలకు పూలహార వేసి నీవాళులు అర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు వెంకటేశులు రాధాకృష్ణ మేకలు పెద్దన్న మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సంస్కరణలు రద్దు చేయాల్సిందే : నారాయణస్వామి

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా విద్యుత్ ఛార్జీల భారాన్ని తగ్గిస్తామని చెప్పి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందని సంస్కరణలను రద్దు చేసుకొని తీరాల్సిందేనని సీపీఐ జిల్లా కార్యదర్శి పాల్యం నారాయణస్వామి డిమాండు చేశారు. 2వేల సవంత్సరం ఆగష్టు 28న అప్పటి ప్రభుత్వంలో నున్న నారా చంద్రబాబు నాయుడు పాలనలో విద్యుత్ ఉద్య మంలో అమరులైన వారి వర్ధంతి సభను వామప క్షాల ఆధ్వర్యంలో గురువారం సిపిఐ నగర కార్యదర్శి ఎన్.శ్రీరాములు అధ్యక్షతన అనంతపురం జిల్లా కేంద్రంలోనీ క్లాక్ టవర్ వద్ద ఘనంగా నివాళు లర్పించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి మాట్లాడు తూ 25సంవత్సరాల కిందట నాటి, నేటి ముఖ్యమ ంత్రి చంద్రబాబు నాయుడు హైదరాబాద్ కేంద్రంగా జరిగిన విద్యుత్ ఉద్యమంలో ముగ్గురి ఉద్యమ కారులను పొట్టన పెట్టుకున్నారని గుర్తు చేశారు. విద్యుత్ ఉద్యమంలో అసువులు బాసిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం తగ్గిస్తామని నమ్మబలికిన తండ్రి కొడుకులు చంద్రబాబు లోకేష్ అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ వెళ్లిన బాటలో నే వీళ్లు కూడా పయనిస్తున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రజలపై రూ.15400 కోట్లు విద్యుత్ చార్జీల భారాన్ని మోపారని మరో 12 వేల కోట్ల భారం పెట్టబోతున్నారని ప్రజా ఉద్యమం తప్పదని నారాయ ణస్వామి హెచ్చరించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి.మల్లికార్జున మాట్లాడుతూ విద్యుత్ ఉద్యమంలో అమరులైన వారి ఆత్మకు శాంతి చేకూ రాలని కోరుతూ కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల భారాన్ని మోపుతుండడం పై మండిపడ్డారు. 2000 సంవత్సరంలో చంద్రబాబు విద్యుత్ ఉద్యమకా రులను పొట్టన పెట్టుకున్నారని పదేళ్లపాటు అధికారా నికి దూరమయ్యారని గుర్తు చేశారు. తిరిగి అదే తప్పు చేస్తున్నాడనీ, ఆ తప్పును గత సీఎం జగన్ పై మోపి ముందుకు సాగుతూ ఉండడం ఎంతవరకు సమంజసం అన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్య దర్శి జె.రాజారెడ్డి మాట్లాడుతూ విద్యుత్ ఉద్యమం అప్పట్లో దేశంలోనే సంచలనాత్మకంగా చర్చనీ యాంశంగా వుండేది. ఉద్యమం సమయంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాకుండా రాష్ట్ర సిఇఒగా ముద్ర వేసుకొని నియంతలా వ్యవహరిం చడంతోనే బాబు ఓటమికి గురైనా డని రాజారెడ్డి గుర్తు చేశారు. గత ఎన్నికల్లో ఊపు దింపుడు ఉపన్యాసాలు ఇచ్చి ప్రజలకు విద్యుత్ చార్జీలు తగ్గించడంలో పాటు స్మార్ట్ మీటర్లు అడ్డుకుంటామని చెప్పి రాష్ట్ర ప్రజలను మరోసారి మోసానికి గురి చేయడంపై కమ్యూనిస్టు లుగా పోరాటం చేయాలని రాజారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తలారి నారాయణస్వామి, ఎ.పద్మావతి,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.లిం గమయ్య, బి.రమణయ్య, శ్రీశైలం రాజేష్ గౌడ్, ఇ.కుళ్లాయిస్వామి, మేకల రమేష్, అనంతపురం రూ రల్ మండల కార్యదర్శి జి.నరేష్, సహాయ కార్యదర్శి దుర్గా ప్రసాదు, బుక్కరాయసముద్రం సిపిఐ మండల కార్యదర్శి బండి రామకృష్ణ నగర సిపిఐ సహాయ కార్యదర్శి వి.కృష్ణుడు,సిపిఐ కార్యవర్గ సభ్యులు అల్లిపీరా,జయలక్ష్మి ,ఎల్లుట్ల నారాయణస్వామి, ధను ంజయ, జానకి, మున్నా, సుందరరాజు ,మంజు నాథ్, సమీర్, నాని, శ్రీనివాసులు, సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు నాగేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యమ అమరవీరులకు ఘన నివాళి

విశాలాంధ్ర - శింగనమల: 2000 సంవత్సరంలో ఆగస్టు 28వ తేదీ తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలపై వ్యతిరేకంగా ప్రదర్శన సందర్భంగా సహిద్ చౌక్, బషీర్బాగ్, వద్ద పోలీసుల కాల్పుల్లో అశువులు బాసిన

అమరవీరుల 25వ వర్ధంతి సందర్భంగా పుట్లూరు మండలం లోని కడవకల్లు గ్రామంలో వామపక్ష పార్టీలు, సిపిఐ, సిపిఎం, మండల కార్యదర్శులు, డి పెద్దయ్య, సూరి, ఘన నివాళులర్పించి ప్రతిజ్ఞ చేశారు. కామ్రేడ్ రామకృష్ణకు, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామిలకు విప్లవ జోహార్లు అందించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూజిల్లా అధ్యక్షులు నాగమ ణి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి బాలు, శివారెడ్డి గౌడ్, నడిపి నారాయణ, టి.పెద్దయ్య, నారాయణ, జె,పెద్దయ్య భూషణం, భాస్కర్ రెడ్డి పెద్దోడు, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీలపై సీపీఐ నిరసన

విశాలాంధ్ర - నార్పల : మండల పరిధిలోని కుర గానిపల్లిలో విద్యుత్ ఛార్జీలపై సీపీఐ నాయకులు విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద గురువారం నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గంగాధర్, సహాయ కార్యదర్శి చేపల రామంజి, వ్యవసాయ కార్మికుల మండల కార్యదర్శి పెద్దపెద్దయ్య, నారాయణప్ప, శీన, నారాయణ, గోపాలకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

త్యాగాలు ఉద్యమానికి ఊపిరి కావాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: విద్యుత్ ఛార్జీలు పెంపుపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా 2000సంవత్సరంలో బషీర్బాగ్‌లో జరిగిన పోరాటంలో అమరులైన కమ్యూనిస్టు కార్యకర్తలు త్యాగాలు ప్రజా ఉద్యమాలకు ఊపిరి కావాలని సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు బి.చెన్నరాయుడు పేర్కొన్నారు. గురువారం ఉరవకొండలో బషీర్బాగ్ విద్యుత్ ఉద్యమ కాల్పులలో అమరులైన కార్యకర్తలకు ఆయన నివాళులర్పించారు.

పోలీసులంటే మాకు భయమా...!

విశాలాంధ్ర-పామిడి: పామిడిలో వైసీపీ అధికారం లేకపోవడంతో వైసీపీ కార్యకర్తలు రెచ్చిపోతున్నారు. కొంత మంది పోలీసులు అడ్డుపెట్టుకుని టీడీపీ నాయకులు, కార్యకర్తలను టార్గెట్ చేసి దాడులు చేస్తున్నారు. తాజాగా అనంతపురం జిల్లాలో పామిడి మండలంలోని పి.కొండాపురం గ్రామంలో శ్రీకాంత్, హరికృష్ణ, ఆదినారాయణ, బరితెగించి మద్యం మత్తు లో దాడులు చేస్తున్నారు. దాడి చేసి పోలీస్ స్టేషన్ మందు దర్జాగా కాలర్ ఎగిరేసుకొని తిరుగుతూ ఉన్నారు. టీడీపీ బూత్ ఇంచార్జ్ మండ్ల మధు ఈ క్రమంలో తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం. అనంతపురం జిల్లాలోని గుంతకల్లు నియోజకవర్గం పామిడి పి.కొండాపురంలో వైయస్సార్ కార్యకర్తలు శ్రీకాంత్, హరికృష్ణ, ఆదినారాయణ, బరితెగిం చారు. 253 పోలింగ్ బూత్ టిడిపి ఇన్చార్జిగా పోలింగ్ ఏజెంట్ మండ్ల మధు విధులు నిర్వహిస్తున్నారు. పొట్ట కూటి కోసం ఆటో తోలుకుంటూ జీవనం సాగిస్తూ ఉన్నాడు బుధవారం సాయంత్రం వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు శ్రీకాంత్, హరికృష్ణ, ఫుల్లుగా మద్యం సేవించి పల్సర్ బైక్ మీద ఆటో వెనుక భాగంలో ఢీ కొట్టారు కింద పడ్డారు. కింద పడిన వారిని లేపేందుకు పోయినందుకు కట్టలతో రాళ్లతో దాడి చేశారు. స్థానికులు గాయపడిన మండ్ల మధు సామాజిక ఆరోగ్య కేంద్రంలో తరలించారు మెరుగైన చికిత్స కొరకు అనంతపురం సర్వజన ఆస్పత్రికి తీసుకువెళ్లారు విషయం తెలుసుకున్న టిడిపి అనంతపురం పార్లమెంట్ సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, ఫోన్ చేసి పరామించారు అని తెలిపారు.

బాల్య వివాహాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

విశాలాంధ్ర-అనంతపురం: బాల్య వివాహాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి బాల్య వివాహాల నివారణపై సమన్వయ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సోషల్ మీడియాలో ప్రతిరోజు ఒక అంశానికి సంబంధించి ప్రతి శాఖ నుంచి విజయగాధని నాలుగు లైన్లుగా పొందుపరిచి దానికి సంబంధించిన ఫోటోలను అప్లోడ్ చేసే విధంగా చూడాలని తెలిపారు. అధికారులు అందరూ కూడా ఐగాట్ యాప్ ను వినియోగించి అందులో బాల్య వివాహాలకి సంబంధించి శిక్షణలు ఏమైనా ఉంటే అందరూ షేర్ చేసుకోవాలని తెలిపారు. డిఆర్డిఏ మరియు మెప్మా మరియు లీడ్ బ్యాంక్ మేనేజర్ ద్వారా కిషోరి బాలికలకు ఎలాంటి పథకాలు ఉన్నాయో తెలియజేస్తూ ఏడు రోజులలో ఇందుకు సంబంధించిన నివేదిక ఇవ్వాలని, వాటిని జిల్లాలో అందరికీ ఉపయోగపడేలాగా వినియోగించాలని తెలిపారు.

రీసర్వే పనులు వేగవంతంగా చేపట్టాలి

విశాలాంధ్ర - అనంతపురం : రీసర్వే పనులు వేగవంతంగా, పారదర్శకంగా, నిర్దేశిత సమయంలో చేపట్టాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. గురువారం రీసర్వే కార్యక్రమంలో భాగంగా అనంతపురం మండలం మనీలా గ్రామంలో గ్రామ సరిహద్దు రాయిని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఇందులోభాగంగా మనీలా గ్రామ సరిహద్దు ఏ విధంగా నిర్ణయిస్తున్నారని అక్కడున్న రీసర్వే డిప్యూటీ తహసీల్దార్, మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకుని, సర్వే ఏ విధంగా జరుగుతుందో పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వేకి సంబంధించి గ్రామ సర్వే టీమ్‌లు ప్రతిరోజు సర్వే సంబంధిత పనులకు హాజరుకావాలని, లేనిచో సంబంధిత అధికారులపైన కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవ నాయుడు, తహసీల్దార్ మోహన్ రావు, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్, మండల సర్వేయర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని రాయలచెరువు గ్రామంలో గురువారం లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ శెట్టి మాట్లాడుతూ ప్రతినెలా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తు న్నామని దీనికి బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి వారు చాలా సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. ఈ మెగా వైద్య శిబిరానికి దాదాపుగా 60 మందికి పరీక్షలు నిర్వహించగా ఇందులో 20 మంది కి కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. ఆపరేషన్లకు ఎంపికైన వారిని ఉచితముగా బస్సు సౌకర్యం కల్పించారు. ఈ వైద్య శిబిరానికి వచ్చిన వారికి హోటల్ నాగేంద్ర అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రామనాథ్, ట్రెజరర్ అల్లా ప్రకాష్, రవి ప్రసాద్ ,సత్యనారాయణ, ఇస్మాయిల్, జయరామి రెడ్డి, కులశేఖర్, జయప్రకా ష్నాయుడు ,సూర్యనారాయణ , మురళీకృష్ణ , శేష నంద రెడ్డి గరామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 29, ఆగస్టు 2025

జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం

- జర్నలిస్టులకు ఉచిత వైద్య సేవలు
- రైల్వే పాస్ సౌకర్యం త్వరలో అందిస్తాం
- మంత్రి సత్య కుమార్ యాదవ్

విశాలాంధ్ర-ధర్మవరం/హిందూపురం: రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమంతో తాము కట్టుబడి ఉంటామని, జర్నలిస్టులకు ఉచిత వైద్య సేవలు రైల్వే పాస్ సౌకర్యం త్వరలో ఏర్పాటు చేస్తామని, పాత్రికేయుల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలన్నీ నెరవేరు స్తామని ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా హిందూపూర్ డివిజన్ ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షుడు రాజగోపాల్ ఆరోగ్య పరిస్థితి గూర్చి జిల్లా అధ్యక్షులు చింతకాయల పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి బాబు ధర్మవరం ఏపీయూడబ్ల్యూజే రెవెన్యూ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చర్చించారు. రాజగోపాల్ పాత్రికేయునికి సహాయ సహకారాలను అందించాలని మంత్రిని కోరగా మంత్రి వెనివెంటనే రూ.25వేల ఆర్థిక సహాయాన్ని రాజగోపాల్‌కు అందజేశారు. అనంతరం ఏపీయూడబ్ల్యూజే తరఫున రూ.25 వేలను అందజేశారు. తదుపరి మంత్రికి పాత్రికేయుల పలు సమస్యలపై విన్నవించగా సానుకూ లంగా మంత్రి స్పందించడం జరిగిందని వారు తెలిపారు. జర్నలి స్టుల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కట్టుబడి ఉన్నారని మంత్రి స్పష్టం చేశారు. అర్హులైన వారందరికీ ఇంటి పట్టాల పంపిణీ త్వరలో పంపిణీ చేస్తామని తెలిపారు. రైల్వే పాసులకు కూడా ప్రత్యేక చర్చలు జరుపుతున్నట్లు వారు తెలిపారు. దీనిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు త్వరలోనే నిర్ణయం తీసుకుంటాయని తెలిపారు. పాత్రికేయులకు ఉచిత వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీయుడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జీ.వి నారాయణ, జిల్లా అధ్యక్షులు చింతకాయల పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి డి.బాబు, సీనియర్ నాయకులు భుజంగరావు జిల్లా ఉపాధ్యక్షులు జయనందన్ రెడ్డి (విశాలాంధ్ర), ధర్మవరం ఉపాధ్యక్షులు గోల్డ్ ప్రసాద్, జిల్లా నాయకులు జయశంకర్,కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన దివ్యాంగుల పింఛన్లు తొలగించం

- పింఛన్లపై వైసీపీది అనవసర రాద్ధాంతం
- ఎన్టీఆర్ విగ్రహాల ఏర్పాటు
- రూ.2 కోట్లతో పీహెచ్సీ భవన నిర్మాణంకు భూమి పూజ
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత..

విశాలాంధ్ర-రొద్దం: అర్హులైన దివ్యాంగుల పెన్షన్లు తొలగించే ప్రసక్తే లేదని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. దివ్యాంగుల పెన్షన్లు తొలగిస్తున్నారంటూ వైసీపీ అనవసర రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు. రొద్దం మండలం పెదమంతూరు పంచాయతీ పి.రొప్పాల గ్రామంలో రూ.2 కోట్లతో పీహెచ్సీ భవన నిర్మాణానికి మంత్రి సవిత భూమి పూజ చేశారు. అనంతరం అదే గ్రామంలో అన్న ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు కూడా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందేలా పాలన సాగిస్తోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీనీ అమలు చేస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామన్నారు. వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే మంటపాలకు ఉచిత విద్యుత్ కూడా అందజేస్తున్నామన్నారు. ప్రజాభీష్టం మేరకు సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారని మంత్రి సవిత కొనియాడారు. అర్హుల పెన్షన్లు తొలగించడం లేదు...అర్హులైన దివ్యాంగుల పెన్షన్లు తొలగించడంలేదని మంత్రి సవిత తెలిపారు. వైసీపీ అనవసర రాద్ధాంతం చేస్తోందని, పార్టీని బతికించుకోడానికి ఆపార్టీ నాయకులు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. త్వరలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు కూడా అందజేయనున్నా మని, ఇప్పటికే రేషన్ కార్డులు అందజేశామని మంత్రి సవిత తెలిపారు. ప్రతి పంచాయతీ లోనూ ఎన్టీఆర్ విగ్రహం... నియోజక వర్గంలో ఉన్న ప్రతి పంచాయతీ కేంద్రంలోనూ అన్న ఎన్టీఆర్ విగ్రహాలు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. దీనిలో భాగంగానే అన్న ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు కూడా భూమి పూజ చేశామన్నారు. సోమందేపల్లిలో ఎమ్మెల్యే, నటుడు నందమూరి బాలకృష్ణ చేతుల మీదుగా ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరించనున్నట్లు వెల్లడించారు. పెనుకొండలో ప్రస్తుతం తన సొంత నిధులతో అన్న క్యాంటీన్‌ను నిర్వహిస్తున్నానని, త్వరలోనే ప్రభుత్వ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ ను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. నియోజక వర్గ కేంద్రం పెనుకొండలో టీడీపీ కార్యాలయం నిర్మించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. త్వరలో కందుకూర్లపల్లి నుంచి చిన్నకొడిపల్లి రహదారికి భూమి పూజ... రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని, నియోజక వర్గంలో నూ పెద్ద ఎత్తున అభివృద్ధి కార్య క్రమాలు చేపడుతున్నామని మంత్రి సవిత తెలిపారు. రొద్దం మండలం లో రూ.25 లక్షలతో సీసీ రోడ్లు, కాలువలు నిర్మించామన్నారు. రూ.2 కోట్లతో పీహెచ్సీ భవనాన్ని నిర్మించబోతున్నామన్నారు. తాగు నీటి ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం చేపడుతున్నామని, రెండు తాగునీటి బోర్లు కూడా మంజూరు చేశామని వెల్లడించారు. మండల కేంద్రంలో బీసీ కమ్యూనిటీ హాల్, అదనంగా మరో బీసీ హాస్టల్‌ను కూడా నిర్మించబోతున్నట్లు తెలిపారు. త్వరలో కందు కూరు పల్లి నుంచి చిన్నకొడిపల్లి రహదారి నిర్మించబోతున్నామన్నారు. ఇందుకు సంబంధించి భూమి పూజ కూడా త్వరలో చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. అంతకుముందు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనడానికి మంత్రి సవితకు పి.రొప్పాల గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లా స్థాయి అవార్డులకు పాఠశాలలు ఎంపిక

విశాలాంధ్ర-కొత్తచెరువు: సత్యసాయి జిల్లాలో జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సెన్స్ అవార్డులకు గాను జిల్లాలో ఐదు పాఠశాలలను ఎంపిక చేసినట్టు. డీఈవో కృష్ణప్ప, జిల్లా స్పోర్ట్స్ స్కూల్ యొక్క కార్యదర్శి మొరంజి యాదవ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. గత ఏడాది పాఠశాలల్లో జరిగిన గేమ్స్ ఫెడరేషన్ పోటీలలో రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో రాణించిన క్రీడాకారుల ప్రతిభ ఆధారంగా ఐదు ఈ పాఠశాలలను ఎంపిక చేయడం జరిగింది. చికిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పూలమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బుక్కపట్నం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, కోడిగిన హల్ ఏపీ ఆర్ ఎస్, ఎంజీఎం హైస్కూల్ హిందూపురం, ఈ పాఠశాలలను ఎంపిక చేయడం జరిగిందన్నారు.

ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర - అగళి : మండలపరిధిలోని ఎచ్‌డి హళ్లి గ్రామపం చాయతీ హుళ్లేకేరా గ్రామంలో తాగునీటి సమస్య తీర్చడానికి రూ.33 లక్షలు వ్యయ ంతో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి జడ్పీటీసీ ఉమేష్ ఎంపీపీ రేణుకకామరాజు మండల పార్టీ కన్వీనర్ తిప్పేస్వామి భూమి పూజ చేశారు. నియోజకవర్గంలో ఏప్రాంతమూలోను తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండాదన్న సంకల్పంతో ఎమ్మెల్యే ఎంఎస్.రాజు ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి నిరంతరం తపిస్తున్నారు. గురువారం హెచ్ డి హళ్లి గ్రామ పంచాయితీ ఉల్లేకెర గ్రామంలో రూ.33లక్షలతో ఇంటింటికీ కుళాయిలు ద్వారా తాగునీటిని అందిచ్చేందుకు ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి జడ్పీటీసీ ఉమేశ్, ఎంపీపీ కామరాజు, మండల కన్వీనర్ తిప్పేస్వామీ, కొడిపల్లి సర్పంచ్ నరసింహ మూర్తి హెచ్ డి హళ్లి సర్పంచ్ రామకృష్ణప్ప మాజీ సర్పంచ్ చలపతి కో కన్వీనర్ శివన్న దేవాలయం కమిటీ అధ్యక్షుడు ఎం.దేవరాజు బూత్ ఇంచర్జ్ భూతరాజు రేషన్ షాప్ డీలర్ ఆర్.మంజునాథ ఉల్లేకెర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నిమజ్జనం ప్రదేశాలను పరిశీలించిన ఎస్సై

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండల పరిధిలో వినాయక చవితి సందర్భంగా కొలువైన వినాయక విగ్రహాలను శుక్రవారం నిమజ్జనం చేయాలని ఎస్సై వలి భాష పేర్కొన్నారు. గురువారం పెదబల్లి జలాశయం నందు నిమజ్జన ప్రదేశాలను పరిశీలించి వినాయక మండపం నిర్వాహకులకు తగు సూచనలు ఇచ్చారు. వెలుతురు ఉన్న సమయంలోనే నిమజ్జనం పూర్తి చేయాలని సూచించారు. మత సామరస్యంతో,ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలన్నారు. నీటి దగ్గర చిన్న పిల్లలను తీసుకువెళ్ల రాదని సూచించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ నాగరాజు,హోమ్ గార్డు మౌలాసాబ్ తదితరులు పాల్గొన్నారు.

బదలిపై వెళ్తున్న ఉపాధ్యాయునికి సన్మానం

విశాలాంధ్ర-గుడిబండ: ఉపాధ్యాయులు విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించినప్పుడే వారికి సమాజంలో గుర్తింపు లభిస్తుందని ఎంఈవో 2 రవిచంద్ర కుమార్ అన్నారు. మోపుర గుండు ప్రాథమిక పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు అశోక్ కుమార్‌ను తోటి ఉపాధ్యాయులు నందిని ఆదినారాయణ గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా గురువారం పాఠశాల ఆవరణంలో ఘనంగా సన్మానించారు. ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయుల వృత్తి ఎంతో పవిత్రమైనదని దానిని సక్రమంగా నిర్వర్తించినప్పుడే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుంది అన్నారు.ఈ సందర్భంగా పాఠశాల కమిటీ చైర్మన్ శివలింగప్ప,వైస్ చైర్మన్ నేత్రమ్మ, గ్రామస్తులు కరినింగప్ప,కృష్ణమూర్తి, ప్రభాకర్ బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడు అశోక్ కుమార్ ను పూలమాలలతో సత్కరించారు.

డిగ్రీ ఆన్లైన్ ప్రవేశాల రిజిస్ట్రేషన్ గడువుపెంపు

విశాలాంధ్ర-ధర్మవరం: డిగ్రీ ఆన్లైన్ ప్రవేశాల రిజిస్ట్రేషన్ గడువును ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి ఆదేశాల మేరకు సెప్టెంబరు 1 వరకు గడువు పొడిగించడం జరిగిందని ప్రభుత్వ కేహెచ్.డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల అభ్యర్థన మేరకు గడువును ప్రభుత్వం పొడిగించింది అని తెలిపారు. పట్టణంలోని స్థానిక కే.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరం గాను డిగ్రీ బి.ఎ., బి.కాం., బి.ఎస్సీ మొదటి సంవత్సరం చేరదలచిన విద్యార్థులకు అడ్మిషన్ కౌన్సెలింగ్ను పొడిగించారని, ఈ నెల సెప్టెంబర్ 1 వ, తేదీ లోపు విద్యార్థులందరూ రిజిస్ట్రేషన్ చేసుకోవలసి వుంటుందని, ప్రత్యేక కేటగిరీ అభ్యర్థుల ధ్రువ పత్రాల పరిశీలన సెప్టెంబర్ నెల 1 వ, తేదీ నుండి 3 వరకు నిర్వహించబడుతుంది అని తెలిపారు. కోర్సుల, కళాశాల ఎంపిక కోసం వెబ్ ఆప్షన్ నమోదు చేసుకోవడానికి 2వ తేదీ వరకు అవకాశం కలదు అని తెలిపారు. వెబ్ ఆప్షన్ మార్పు 3వ తేదీ, సీట్ల కేటాయింపు 6వ తేదీన జరుగనున్నాయి అని తెలిపారు. సెప్టెంబర్ 8వ తేదీ నుండి తరగతులు ప్రారంభం కానున్నాయి అని తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో చేసే సేవలు దైవ సేవతో సమానం

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వ ఆసుపత్రిలో చేసే సేవలు దైవ సేవతో సమానమని యువర్ ఫౌండేషన్ మాజీ అధ్యక్షులు వై కే శ్రీనివాసులు, కోటేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 250 మంది రోగులకు సహాయకులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతినెల ప్రతి గురువారం దాతల సహాయ సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. నేటి అన్నదాన కార్యక్రమానికి దాతగా యువర్స్ ఫౌండేషన్ సంస్థ వ్యవహరించిందని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తిప్పేంద్ర నాయక్ మాట్లాడుతూ యువర్ ఫౌండేషన్ చేస్తున్న వివిధ సేవలు ఎందరికో స్ఫూర్తినిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గొర్రె రమేష్ బాబు, సత్రశాల మల్లికార్జున , కేతా లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల 25వ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో విద్యుత్ చార్జీల వ్యతిరేక ప్రదర్శనలో భాగంగా షాహిద్ చౌక్ వద్ద పోలీసులు జరిపిన కాల్పుల్లో అసువులు బాసిన అమరవీరుల 25వ వర్ధంతి సందర్భంగా సిపిఎం నాయకులు గురువారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వ విధానాల వ్యతిరేక పోరాటంలో, అమరవీరులు చూపిన బాటలో రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తూ మోడీ, అధాని అనుకూల విద్యుత్ సంస్కరణలు పెంచిన విద్యుత్ ఛార్జీలు క్రాప్ ఆఫ్ చార్జీలు స్మార్ట్ మీటర్లు తదితర ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతామని వారు ప్రతిజ్ఞ చేశారు. ప్రజల కోసం అసువులు బాసిన మా విప్లవ జోహార్లు త్యాగాలను వృధా కానివ్వబోమని తెలిపారు. విప్లవ పోరాటంలో అసువులు బాసిన రామకృష్ణ విష్ణువర్ధన్ రెడ్డి బాలస్వామికి వారి విప్లవ జోహార్లను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జే.పెద్దన్న, నాయకులు ఎస్ హెచ్.భాష ,ఆదినారాయణ, హరి, నామాల నాగార్జున, రవి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సాకే లక్ష్మన్న, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పరిశ్రమల స్థాపనకై కృషి : కలెక్టర్

విశాలాంధ్ర-పుట్టపర్తి : జిల్లా ఆర్థిక అభివృద్ధికి పరిశ్రమల స్థాపన ధ్యేయంగా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ సమీక్ష సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా కొత్త పరిశ్రమల స్థాపనకు కృషి చేయాలని పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అన్ని అనుబంధ శాఖల సమన్వయంతో పనిచేయాలని, తద్వారా జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు. పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సహించి పటిష్టం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక రంగంలో కొత్తగా అడిగిడుతున్న వారికి బ్యాంకుతో సమన్వయం చేసుకొని నిరుద్యోగ యువత ప్రోత్సహించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో యువతకు పెట్టుబడులు, యూనిట్లు స్థాపనపై అవగాహన పెంచాలన్నారు. ఈ సందర్భంగా పరిశ్రమల శాఖ జీఎం నాగరాజు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ర్యాంప్ పథకం ద్వారా అవగాహన సదస్సులు నిర్వహించమన్నారు. అనంతరం పెట్టుబడి రాయితీ క్రింద 20 యూనిట్లకు 10.06 కోట్లు వడ్డీ రాయితీ క్రింద మూడు యూనిట్లకు 3.64 లక్షలు మంజూరు చేస్తున్నట్లు కమిటీ తీర్మానించింది.

సులభతర వాణిజ్యంకు సత్వర సేవలు - కలెక్టర్...పారిశ్రామికవేత్తలు సులభతర వాణిజ్యంకు కావలసిన సేవలు ప్రభుత్వం అందించడానికి సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు. వాణిజ్య సంస్కరణల యాక్షన్ ప్లాన్ (డిఆర్ఎపి) 2024పై కలెక్టర్ సమీక్షించారు. పారిశ్రామిక బేతలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫ్యాక్టరీల అధికారి రాధాకృష్ణ, ఎస్ఎస్‌సి బ్రాంచ్ మేనేజర్ అన్సారీ, కాలుష్య నియంత్రణ అధికారితో పాటు డిపిఓ సమత, ఉద్యానవన శాఖ డిడి చంద్రశేఖర్, కెపిఎంజి అసిస్టెంట్ మేనేజర్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాలలోకెల్లా అన్నదానం మిన్న

విశాలాంధ్ర - ముదిగుబ్బ : అన్ని దానాల కంటే అన్నదానానికి మించినది ఏదీ లేదని మండల విద్యాధికారి రమణప్ప పేర్కొన్నారు. ముదిగుబ్బ పట్టణంలో నివాస ముంటున్న మాధవరెడ్డి గురువారం మండల కేంద్రమైన ముదిగుబ్బలో స్థానిక బస్సు షెల్టర్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రమణప్పతోపాటు, ఆర్డిటి ఏటిఎల్ కృష్ణయ్య, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ అన్నదాన కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మాధవరెడ్డి ఎంతో మానవత్వంతో పేదల ఆకలి తీర్చడంలో భాగంగా వినాయక చవితి పండుగను పురస్కరించుకొని పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమని తెలియజేశారు. మాధవరెడ్డి లాంటివాళ్ళు చేస్తున్న సేవా కార్యక్రమాలను ఇతరులు కూడా ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ముదిగుబ్బలో నాలుగు రోడ్ల కూడలిలో బస్టాండ్ ప్రాంతంలో ఏర్పాటుచేసిన ఈ అన్నదాన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. దాదాపుగా వందల మంది భోంచేశారని నిర్వాహకులు తెలిపారు.

వినాయక మండపాల సందర్శన : మంత్రి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పలు వినాయక మండపాలను ధర్మారం ఎమ్మెల్యే ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పర్యటిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకను ప్రతిష్ట నిర్వాహకులను వారు స్వయంగా అభినందించి, నియోజకవర్గ ప్రజలకు, వినాయక చవితి ప్రతిష్ట నిర్వాహకులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ సాంస్కృతిక పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, వినాయక చవితి మన సాంప్రదాయాల గొప్పతనాన్ని చాటే పండుగ అని తెలిపారు. నిమజ్జనాలు సందర్భంగా ప్రజలు నియమ నిబంధనలు పాటించాలని తెలిపారు. 58 మంది లబ్దిదారులకు 55 లక్షలు విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎన్డీఏ కార్యాలయంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేసు ,పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ మండల అధ్యక్షులు చంద్ర, బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్, తాడిమర్రి మండల అధ్యక్షులు రామ్మోహన్, ముదిగుబ్బ మండల అధ్యక్షులు అంజన్ రెడ్డి, ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, గిర్రాజు నగేష్, పోతుకుంట రాజు, జూటూరు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కుల మతాలకు తావివ్వద్దు : సిఐ

విశాలాంధ్ర-అమడగూరు: మండల పరిధిలోని నిలువురాతి పల్లి గ్రామము లో వినాయక చవితి పండుగ సందర్భంగా నల్లమాడ సిఐ నరేందర్ రెడ్డి గ్రామస్తులు తో మాట్లాడుతూ మనిషిగా పుట్టిన ప్రతి ఒక్కరు తోటి మనుషులను సమానంగా భావించాలని దేవాలయాల్లో, గ్రామ కార్యక్రమాలలో కుల, మతాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా ఉండాలని సూచించారు. పండుగ ఉత్సవాల్లో దేవాలయాల కార్యక్రమాలో కుల మతాలకు తావివ్వొద్దని ప్రశాంత జీవితాలను గడపాలన్నారు. ఐకమత్యంతో పెద్దలను దృష్టిలో పెట్టుకొని మీ కుటుంబం జీవితాలను భవిష్యత్తు మనసులో పెట్టు కొని అందరూ గ్రామాన్ని ముందుకు తీసుకుపోవాలని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో ఎవరైనా ఆ సాంఘిక కార్యక్రమాలకు గొడవలుకు పాల్పడిన వారిపై ప్రత్యేక నిగా పెట్టామని వారిని రౌడీ షీటర్ కింద గుర్తించి వారికి భవిష్యత్తు లేకుండా శిక్షలు పడేవిధంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రదీప్ రాజ్, మల్లికార్జున్ రెడ్డి, పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

నీట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనుపరిచిన అనుదీపికకు మంత్రి అభినందనలు

విశాలాంధ్ర-పెనుకొండ: నీట్ ఆల్ ఇండియా లెవెల్‌లో జరిగే ఎంబిబిఎస్ ప్రవేశ పరీక్షలులో అత్యుత్తమ ప్రతిభ కనుపరచి మొదటి రౌండ్ కౌన్సిల్‌లోనే టాప్-5 మెడికల్ కాలేజీలలో ఒకటి అయినా పెస్ మెడికల్ కాలేజీ కుప్పంలో కన్వీనర్ కోటాలో (ప్రభుత్వ కోటా) పెనుకొండకు చెందిన కురుబ అనుదీపిక సీట్ సాధించినది. పెనుకొండ నియోజకవర్గం కురుబ సంగం అధ్యక్షులు, టీడీపీ సీనియర్ నాయకులు రామాంజినేయులు, పార్వతమ్మ కుమార్తె అయిన అను దీపికను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, జిల్లా బీసీ ఉద్యోగ సంఘం నాయకులు కె.నాగార్జున సన్మానించి అభినందిచారు. ఈ కార్యక్రమం లో జిల్లా బీసీ ఉద్యోగుల సంగం నాయకులు, కురుబ సంగం నాయకులు తదితరులు అనుదీపికకు అభినందనలు తెలిపారు.

అమరాపురంలో దంచి కొట్టిన వర్షం

విశాలాంధ్ర-అమరాపురం : శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర నియోజకవర్గం అమరాపురం పట్టణంలో గురువారం భారీ ఎత్తున వర్షం కురవడంతో పలు ఇళ్లల్లో వర్షపు నీళ్లు చేరడంతో ఇళ్లల్లో నివసిస్తున్న వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పట్టణంలోని ప్రధాన రహదారి మరియు పాత మసీదు వెనకాల రోడ్డులో విపరీతంగా నీళ్లు ప్రవహించడంతో రోడ్డు కనబడకుండా పోవడంతో ద్విచక్ర వాహనదారులు ప్రయాణికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొన్నిచోట్ల రహదారులు కోతకు గురయ్యాయి. దీంతో అమరాపురం పట్టణమంతా జలమయంలో మునిగిపోయింది. కాసేపు ద్విచక్ర వాహనదారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది.

వినాయకుడి లడ్డు రూ.75 వేలు

విశాలాంధ్ర-ఓడిసి రూరల్: మండలంలోని మద్దకవారి పల్లి గ్రామంలో వినాయక నిమజ్జనం ముగింపు సందర్భంగా వినాయకుని విగ్రహం చేతిలో ఉన్న లడ్డును గ్రామస్తులు ఆధ్వర్యంలో గురువారం వేలంపాట నిర్వహించారు. ఈ సందర్భంగా వేలం పాటలో లడ్డును రూ.75 వేల రూపాయలకు లారీడ్రైవర్ల అసోసియేషన్ కైవసం చేసుకున్నారు. అనంతరం వినాయక నిమజ్జనం సందర్భంగా ఈటీవల డీఎస్సీ ఫలితాల్లో విజయం సాధించి ఉపాధ్యాయ వృత్తికి ఎంపికైన విష్ణు,రమణ, గీతా,చంద్రకళకు గ్రామస్తుల ఆధ్వర్యంలో శాలువాలు కప్పి సన్మానించారు. గ్రామ ప్రజలు ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం సొమ్ము రికవరీ

విశాలాంధ్ర-నల్లమాడ: మండల వ్యాప్తంగా మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో రూ.1, 37,637లు అవినీతిలో కూరుకు పోయిందని ఏపిడి జ్యోతి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలరం సమీపంలో 18వ సామాజిక తనిఖీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడి మాట్లాడుతూ కె.కె.తండాలో రూ.5628, వంకరకుంటలో 6910,వేళ్లమద్దిలో రూ.1000,కురమాల రూ.2401,రెడ్డి పల్లిలో రూ.7631,నల్లమాడ,రూ .23610,పాతబత్తలపల్లి రూ.4358,యర్రవంకపల్లిలో 3382,చారుపల్లిలో 16326, గోపేపల్లిలో 1000,దొన్నికోట రూ.40693,పులగంపల్లిలో రూ. 7325,మసకవంకపల్లిలో రూ.15382లు అవనీతికి పాల్పడినట్లు తెలిపారు. పై తెలిపిన మొత్తాన్ని రికవరి చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లు,అధికారులను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రంలో ఏపీఓ రఘునాథరెడ్డి, ప్రెసెడెంట్ అధికారి శివానందనాయక్, ఎంఈఓ నాగేశ్వరరావు,ఎస్ఆర్ పి భాస్కర్ , తదితలు పాల్గొన్నారు.

దుకాణాలను తొలగించండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: ధర్మవరం రోడ్డులో ఉన్న మార్కెట్ యార్డ్ క్రింద ఉన్న దుకాణాలను తొలగించుకోవాలని ఇంచార్జ్ తాసిల్దార్ బాలాంజనేయులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ రహదారిలో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉందని అందువలన ఆర్ అండ్‌బి స్థలంలో వేసుకున్న దుకాణాలను రెండు రోజుల లోపల తొలగించుకోవాలని వాటిని తొలగించుకున్న వెంటనే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమవుతాయన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు శివప్రసాద్, సాయి, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

అమరవీరులకు జోహార్..

విశాలాంధ్ర - సోమందేపల్లి: మండల కేంద్రంలోని పాత హై స్కూల్ ఆవరణంలో గురువారం సిపిఐ పిలుపుమేరకు బషీర్ బాగ్ విద్యుత్ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు నివాళులర్పించారు. సిపిఐ నాయకులు మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు వ్యతిరేక సందర్భంగా ఆగస్టు 28, 2000 సంవత్సరంలో సాహిద్ చౌక, బషీర్ బాగ్ వద్ద పోలీసులు జరిపిన కాల్పుల్లో అసువులు బాసిన అమరవీరులకు, 25వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలస్వామి సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రాజగోపాల్, సహాయ కార్యదర్శిలు, ఎస్ చాంద్ బాషా అంజనమ్మ, మండల కమిటీ సభ్యులు గంగరాజు, చంద్రశేఖర్, ముబారక్, మహిళా నాయకురాలు నూర్జాన్ నారాయణస్వామి మారుతి తదితరులు పాల్గొన్నారు.

మత్తులో యువకులు మధ్య గొడవ

విశాలాంధ్ర-కదిరి: మద్యం మత్తులో యువకులు మధ్య గొడవలో రాజకీయాలకు ఎటువంటి తావులేదనిఎస్పీ శ్రీమతి వి.రత్న తెలిపారు. గురువారం కదిరి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి గొడవకు గల కారణాలపై ఆరా తీశారు. అనంతరం ఈ సంఘటనలో గాయపడిన వైద్యులు సిబ్బందితో మాట్లాడి ఈ గొడవ జరిగిన పరిస్థితులపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణపై రెండు కేసులు కేసు నమోదు చేయడంతో పాటు వైద్యులు, వైద్య సిబ్బందిపై దాడి చేసిన దానిపై కూడా మరో కేసు నమోదు చేశామన్నారు. ఇలాంటివి జరిగినప్పుడు ప్రజలు వెంటనే 100కు ఫోన్ చేసి సమాచారం అందిస్తే వెంటనే పోలీసులు స్పందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే పోలీస్ అవుట్ పోస్టలలో సిబ్బందిని పెంచుతామని ఎస్పీ వెల్లడించారు. ఈసమావేశంలో ఆర్డిఓ శర్మ డి.ఎస్.పి శివనారాయణ స్వామి,ప్రభుత్వ వైద్యులు,సిఐలు, నారాయణరెడ్డి,నిరంజన్ రెడ్డి,నాగేంద్ర,ఎస్సైలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కడుపునొప్పి తాళలేక వ్యక్తి మృతి

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని కురుబరపల్లి గ్రామానికి చెందిన ఒక్కలిగా నవీన్ కుమార్(33) మల్బరీ పంటకు ఉపయోగించే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు సబ్ ఇన్స్పెక్టర్ రాజ కుల్లాయప్ప తెలిపారు. వివరాల్లోకి వెళితే గత మూడు నెలలుగా నవీన్ కుమార్ కడుపు నొప్పితో బాధపడుతూ ప్రైవేట్ డాక్టర్లతో చికిత్స పొందిన కూడా కడుపు నొప్పి తగ్గకపోవడంతో బుధవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు భార్య భవ్య (30) ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

జూనియర్ కళాశాలకు ప్రింటర్ వితరణ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు ధర్మవరం దివ్య ధర్మ పిరమిడ్ కేంద్రం అధినేత వెంకటస్వామి దంపతులు రూ.12 వేలు కంప్యూటర్ కోసం విరాళంగా అందించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ బాలికల జూనియర్ కళాశాల విద్యా బోధనలో ప్రథమ స్థానంలో ఉందని, నిష్ణాతులైన అధ్యాపకుల బోధన వల్ల బాలికలు ఉన్నత స్థాయికి చేరు కుంటున్నారని తెలిపారు. విద్యతోపాటు వృత్తివిద్య, సాంకేతిక విద్యను కూడా అందించడం శుభదాయకమని తెలిపారు. తదుపరి ప్రిన్సిపాల్ వనిత వాణి దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అధ్యాపకులు ప్రభాకర్, రామాంజనేయులు రెడ్డి, విక్రమ్ భాషా తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 29, ఆగస్టు 2025

లేడీ ముఠా అరెస్ట్

విశాలాంధ్ర - అనంతపురం క్రైం / కణేకల్లు : బ్యాగ్ లిఫ్టింగ్, దోపిడీలకు పాల్పడిన నలుగురు ముఠా సభ్యులను రాయదుర్గం రూరల్ సర్కిల్ పోలీసులు అరెస్టు చేశారు. ముఠా సభ్యుల వివరాలను జిల్లా ఎస్పీ జగదీష్ స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బస్సుల్లోని ప్రయాణీకులను టార్గెట్ చేసుకుని దోపిడీ, దొంగతనాలకు పాల్పడుతున్నట్లు విచారణలో వెల్లడి అయిందని అన్నారు. అరెస్టు అయిన వారిలో ఆర్. సుమతి, వయస్సు 46 సం.లు, ఎస్. గీత, వయస్సు 37 సం.లు, కుప్పం పాత పేట, రంజిత., వయస్సు 33 సం.లు, కుప్పం టౌన్, ఎస్. బృంద., వయస్సు 27 సం.లు, కుప్పం టౌన్, అరెస్ట్ అయిన ముఠా మహిళలు అందరూ చిత్తూరు జిల్లా వాసులనని ఎస్పీ వెల్లడించారు. ప్రస్తుతం అరెస్టయిన నలుగురు అత్యంత సమీప బంధువులు రక్త సంబంధీకులు. వీరిలో సుమతి ముఖ్యమై నిందితురాలనీ తెలిపారు. వీరి ప్రధాన వృత్తి పూసలు, రోడ్ గోల్డ్ నగలు అమ్ముకోవడం. అయితే... ఈ వృత్తి వల్ల వచ్చే ఆదాయం కుటుంబ పోషణకు సరిపోకపోయేది కాదు. ఈనేపథ్యంలో ఎలాగైనా సులువుగా డబ్బు సంపాదించాలని భావించారు. వీరంతా ముఠాగా ఏర్పడి బస్సుల్లో ప్రయాణీకులను ఏమార్చి బ్యాగులను లిఫ్టింగులకు పాల్పడటం ఎంచుకున్నారన్నారు. ఏడాది కిందట ఈ నలుగురు కనేకల్లుకు వచ్చారు. కనేకల్ బస్టాండ్‌లో ఓ మహిళను గమనించారు. ఆమె తన లగేజ్ బ్యాగ్‌లో బంగారు నగల పెట్టెను జాగ్రత్తగా దాచడాన్ని చూసి, అదే బస్సులో ప్రయాణించారు. బస్సు రద్దీగా ఉన్న సమయంలో, వారు చాకచక్యంగా ఆమె బ్యాగ్ జిప్ తెరిచి అందులోని 70 గ్రాముల బంగారు లాంగ్ చైన్, 50 గ్రాముల బంగారు నెక్లెస్‌ను దొంగలించి నట్లు తెలిపారు .ఈ కేసులో స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ సుమారు రూ.12 లక్షలు అని వివరించారు. ఈనెల 23.న ఈ ముఠా కళ్యాణదుర్గం బస్టాండ్‌లో ఒంటరిగా ప్రయాణిస్తున్న ఓ మహిళను అనుసరించి, ఆమెతో పాటు బస్సు ఎక్కారు. బస్సు కనేకల్ క్రాస్‌కు చేరుకున్నప్పుడు, ఆమె దిగేందుకు ప్రయత్నించగా, వారు ఆమెను అడ్డుకుని బస్సు ముందుకు వెళ్లేలా చేశారు. నిర్మానుష్యమైన ప్రదేశంలో బస్సు దిగిన తర్వాత, నిందితురాలు బృంద కత్తి చూపించి బెదిరించింది. భయాందోళన చెందిన బాధితురాలు తన హ్యాండ్‌బ్యాగ్‌లో ఉన్న బంగారు ఆభరణాల పెట్టెను వారికి ఇచ్చింది. ఈ ఘటనలో 107.5 గ్రాముల బంగారు ఆభరణాలు (లాంగ్ చైన్, గాజులు, డాలర్ చైన్, ఉంగరం, కమ్మలు) దోచుకున్నారు. ఈ సొత్తు విలువ సుమారు రూ.11 లక్షలు. అని అన్నారు. బస్సుల్లో ప్రయాణీకులను టార్గెట్ చేస్తూ బ్యాగ్ లిఫ్టింగులకు,దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాలపై దృష్టి సారించిన రాయదుర్గం రూరల్ సి.ఐ వెంకటరమణ, కనేకల్లు, బొమ్మనహాళ్ ఎస్సైలు నాగమధు, నబీరసూల్, పిఎస్ఐ నారాయణరెడ్డిల ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక బృందంగా ఏర్పడ్డారు. రాయదుర్గం రూరల్ సి.ఐకు రాబడిన పక్కా సమాచారంతో కనేకల్లు మండలం యర్రగుంట క్రాస్ వద్ద ఈ ముఠాను ప్రత్యేక పోలీసు బృందను పోలీసులు అరెస్టు చేశారు.బ్యాగ్ లిఫ్టింగ్, దోపిడీలకు పాల్పడిన ముఠాను చాకచక్యంగా పట్టుకున్న రాయదుర్గం రూరల్ సి.ఐ వెంకటరమణ, కనేకల్లు బొమ్మనహాళ్ ఎస్సైలు నాగమధు, నబీరసూల్, పిఎస్ఐ నారాయణరెడ్డిలను, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ప్రశంసించారు.

డీఎస్సీ ఫలితాల్లో సత్తా చాటిన రైతుబిడ్డ రాజశేఖర్

విశాలాంధ్ర-కదిరి టౌన్: పేదింటి పిల్లలు ప్రభుత్వ ఉద్యోగాలే లక్ష్యంగా పట్టుదలతో చదివారు. ఉద్యోగాలు సాధించి కుటుంబానికి అండగా నిలవాలని భావించారు. లక్ష్యం దిశగా ముందుకు సాగి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రుల కళ్ళల్లో ఆనందం నింపారు. డీఎస్సీ ఫలితాలలో సత్తా చాటి అందరికీ ఆదర్శంగా నిలిచారు. కదిరి రూరల్ మండలం వీరేపల్లి పేట గ్రామానికి చెందిన రైతు కృష్ణయ్య వ్యవసాయ పనులు చేసుకుంటూ కుమారులను కష్టపడి చదివించాడు. కృష్ణయ్య రెండవ కుమారుడు రాజశేఖర్ డీఎస్సీ ఫలితాలలో సత్తా చాటాడు. స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ఫలితాలలో జిల్లా ఐదవ ర్యాంకు సాధించాడు. 82.5 మార్కులు సాధించి ఓపెన్ క్యాటగిరి లోనే పోస్ట్ పొందారు. అదేవిధంగా రాజశేఖర్ టి జి టి ఉద్యోగం కూడా సాధించాడు. క్రమం తప్పకుండా చదువుతూ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించుకొని అనుకున్న లక్ష్యానికి చేరుకున్నారు. కృష్ణయ్య పెద్ద కుమారుడు భాస్కర్ కూడా 2014 డీఎస్సీలో జిల్లా రెండో ర్యాంకు సాధించి ఇంగ్లీష్ ఉపాధ్యాయుడుగా ఎంపికయ్యాడు. ఇద్దరు కుమారులు ప్రభుత్వ కొలువులు సాధించడంతో తల్లిదండ్రులు ఆనందంతో ఉప్పొంగిపోయారు. జిల్లా 5వ ర్యాంకు సాధించిన రాజశేఖర్ ను గ్రామస్తులు బంధువులు అభినందించారు. తల్లిదండ్రుల కష్టంతోనే చదువుకున్నానని మా సోదరుడు భాస్కర్ ప్రోత్సాహం సహకారంతో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించగలగానని, ఉపాధ్యాయుడుగా పేద పిల్లలకు మంచి విద్యను అందించి వారి భవిష్యత్తుకు బాటలు వేస్తానని రాజశేఖర్ తెలిపారు.

స్వయం సహాయక సంఘాల బలోపేతంపై మంత్రి సమీక్ష

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం పట్టణ అభివృద్ధి స్వయం సహాయక సంఘాల బలోపేతంపై మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎన్డీఏ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరం స్వయం సహాయక సంఘాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో 113 కోట్ల రుణాలు మంజూరు కావడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రస్తుత ప్రభుత్వ సంకల్పంతో మహిళల ఆర్థిక స్వావ లంబనకు కొత్త దశ ఏర్పడిందని తెలిపారు. ప్రతి కుటుంబానికి ఆర్థిక బలపరిచే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ధర్మవరం పట్టణంలోని 2,488 స్వయం సహాయక సంఘాల స్థితిగతులపై వారు సమీక్షను నిర్వహించారు. ఈ సంఘాలలో 25,404 మంది సభ్యులు ఉన్నారని కులవారిగా పరిశీలిస్తే అన్ని సంఘాలకు న్యాయం చేయడం జరిగిందని తెలిపారు. తదుపరివారు బ్యాంకు రుణాల పురోహితులు కూడా సమీక్షించారు. పట్టణంలోని సంఘాలకు మొత్తం 325.47 కోట్ల రుణాలు మంజూరు కాగా, వాటిలో 2024-25 ఆర్థిక సంవత్సరములోని సుమారు 113 కోట్లు అందించడమే ప్రత్యేకత అని తెలిపారు. స్వయం సహాయక సంఘాలు సమయానికి రుణాలను తిరిగి చెల్లించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మెప్మా పద్మావతి, టౌన్ ప్రాజెక్టు ఆఫీసర్ విజయభాస్కర్, సీఎంఎం లక్ష్మీనారాయణ, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు సేవ చేయుటలోనే సంతృప్తి

విశాలాంధ్ర-ధర్మవరం: రోగులకు సేవ చేయడంలోనే సంతృప్తి ఉంది అని శ్రీ సత్యసాయి సేవా సమితి -2 కమిటీ సాంబశివ, వెంకటేష్, నాగిరెడ్డి, రామాంజి, వినోద్ సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉదయం దాదాపు 200 60 మందికి మిల్క్ బ్రెడ్లు, బిస్కెట్లు, పాలను శ్రీ సత్య సాయి సేవా సమితి -2 సుబ్బదాసు భజన మందిరం వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ఈ కార్యక్రమానికి సాయి సేవలో దాతగా బికే. తులసమ్మ వ్యవహరించడం పట్ల వారు కృతజ్ఞతలను తెలియజేశారు. అనంతరం కమిటీ వారు మాట్లాడుతూ దాతల సహాయ సహకారాలతోనే ఈ సాయి సేవా కార్యక్రమాన్ని, పుట్టపర్తి సత్యసాయి బాబా దివ్య ఆశీస్సులతో నిర్వహిస్తు స్నందుకు వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తిపేంద్ర నాయక్ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవ సమితి వారు చేస్తున్న సేవలు అందరికీ ఆదర్శనీయంగా ఉన్నాయని, ఇటువంటి సేవలు చేయుట రోగులకు వరం లాగా మారాయని వారు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి తరపున సత్యసాయి సేవా సమితి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఘనంగా వినాయక చవితి వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని వినాయక చవితి వేడుకలు వాడవాడన ఘనంగా జరిగాయి. పట్టణాలలో లక్ష్మీ నగర్లో పద్మనాభ అలంకరణలో గణనాథుడు, ఎడ్ల బండిని తోలుతున్న రైతు వినాయకుడిగా, అయోధ్య రాముని అలంకరణలో వినాయకుడిగా, శివానగర్లో కొలువుతీరిన భారీ వినాయకుడిగా, షీల్డ్ అందుకుంటున్న క్రీడాకారులు అలంకరణలో వినాయకుడిగా, భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అదేవిధంగా ఎల్సీకే పురం, లింగశెట్టిపాలెం, పిఆర్టి వీధి, కొత్తపేట, రామ్ నగర్, శాంతినగర్, శివానగర్, దిగుబగిరి,దుర్గా నగర్ యాదవీధిలోని కోట నేసే పేట సాయి నగర్ తేరు బజారులలో వినాయక ప్రతిమలు అందర్నీ ఆకర్షించాయి. ఇందులో భాగంగా స్థానిక తీర్బజార్ లోని ప్రొఫెషనల్ కొరియర్ సందులో గల వినాయక విగ్రహం కళ్ళు మూసి కళ్ళు తెరిచే భారీ గణనాథుని చూసేందుకు అధిక సంఖ్యలో భక్తాదులు తరలివచ్చారు. ఏర్పాటు చేసిన నిర్వాహకులకు భక్తాదులు తమ అభినందనలు తెలిపారు.

అంగన్వాడీ కార్యకర్తలు సమయపాలన పాటించాలి

విశాలాంధ్ర - అగళి : అంగన్వాడీ కార్యకర్తలు విధినిర్వహణలో సమయపాలన పాటించాలని సీడీపీఓ నాగమల్లేశ్వరి సూచించారు. స్థానిక 3వ అంగన్వాడీ కేంద్రంలో గురువారం సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రీ స్కూల్ పిల్లల బరువు ఎత్తు,ఆన్లైన్ నమోదు వంటి విషయాలను వివరించారు. ప్రీ స్కూల్ కార్యక్రమాలు చక్కగా జరిపి ఫోటోలు అప్లోడ్ చేయాలన్నారు. భేటీ బచావో భేటీ బాడవో కార్యక్రమంలో భాగంగా అప్పుడే పుట్టిన ఆడబిడ్డ నుంచి 6 నెలలోపు ఆడపిల్లల ఇంటి దగ్గర ఒక పండ్ల మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో సూపెర్వైజర్ లీలావతి అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శింగనమలలో ఘనంగా అన్నదానం

విశాలాంధ్ర - శింగనమల : మండల కేంద్రంలో వినాయక చవితిని పురస్కరించుకొని గణనాథుని మండపాల దగ్గర గురువారం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక రామాలయం దగ్గర కొలువుదీరిన వినాయక మండపంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ కౌలుట్లయ్య ఎస్సై విజయ్ కుమార్‌లు భక్తులకు అన్నం వడ్డించి భక్తి పారవాస్యాన్ని చాటారు. భక్తులకుప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌లో ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్న కాలువ వీధిలోని శివాలయంలోని వినాయక మండపంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి ప్రజల సహాయ సహకారాలతో గ్రామ ప్రజలు భక్తులు తండోపతండాలుగా పాల్గొని విజయవంతం చేశారు.

ఉచిత యోగ శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-రొళ్ల: పతంజలి యోగా శిక్షణ సమితి రిజిస్టర్ కర్ణాటక మరియు శ్రీపతంజలి యోగా శిక్షణ సమితి శాఖ రొళ్ల ఆధ్వర్యంలో చారిత్రాత్మక ప్రదేశమైన రత్నగిరిలోని ఆర్డిటీ భవనం నందు ఈ నెల 31నుండి అక్టోబర్ 17వరకు ప్రతిరోజు సాయంత్రం 5.00 గంటల నుండి 6:30 వరకు నూతన ఉచిత యోగా తరగతులు సేవా దృక్పథంతో ఉచితంగా నిర్వహించనున్నట్లు యోగ సమితి సభ్యులు మహదేవప్ప తెలిపారు. ఈ అవకాశాన్ని రత్నగిరి చుట్టుపక్కల గ్రామములోని ఆసక్తి గల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవల సిందిగా శ్రీ పతంజలి యోగా శిక్షణ సమితి సభ్యులు కోరుతున్నారు.ఈ సందర్భంగా ఆసక్తి గల వారు ఆదివారం సాయంత్రం 5గంటల నుండి 6:30 గంటల వరకు జరుగు అవగాహన సదస్సుకు హాజరు కావలెనని శ్రీ పతంజలి యోగా శిక్షణ సమితి శాఖ సభ్యులు తెలిపారు.

పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తాం

విశాలాంధ్ర - శింగనమల : మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి పార్టీ క్యాంపు కార్యాలయంలో పలువురు ప్రవాసాంధ్ర నేతలు కలిశారు. వివిధ దేశాల నుండి వచ్చిన ప్రవాస నేతలను పార్టీ ఎన్నారై కో-ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి ప్రత్యేకంగా పరిచయం చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం తమ కృషిని కొనసాగిస్తామని, జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిగా చూడడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్ట్రేలియా నుండి అమర్ రెడ్డి (సిడ్నీ కన్వీనర్), రాజశేఖర్ రెడ్డి (అడిలైడ్), బాలాజీ (మెల్బోర్న్), అమెరికా నుండి మొఘల్ అఫ్జల్ (చికాగో), తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బందిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - అనంతపురం : ప్రభుత్వ వైద్య సిబ్బందిపై దాడి చేయడంతోపాటు ఆసుపత్రిలోని పరికరాలను ధ్వంసం చేసిన వ్యక్తులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని రాప్తాడు పి.హెచ్.సి.సిబ్బంది డిమాండ్ చేశారు. బుధవారం అర్ధరాత్రి సమయంలో కదిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జరిగిన ఘటనపై రాప్తాడు ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి ఎదుట డా.శివ కృష్ణ ఏపీ ఎన్జీవో నగర కార్యదర్శి, ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పి.శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో గురువారం నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. గుర్తుతెలియని వ్యక్తులు ప్రభుత్వ ఆసుపత్రిలోకి చొచ్చుకొని వచ్చి రెండు వర్గాలుగా కొట్టుకుని ఆసుపత్రి ఆవరణలో అడ్డొచ్చిన వైద్య సిబ్బందిపై దాడి, ఒక స్టాఫ్ నర్స్‌ను చెయ్యి విరిగేలా కొట్టడం,ఎంఎన్ఓ, మహిళా వైద్యురాలను తోసేయడంతో గాయపడ్డార న్నారు. దుండగులు ఎవరైనా కూడా ఇలా ప్రభుత్వ భవనాల్లోకి రావడం దురదృష్టకరమని, అందుకు గల కారణాలపై విచారించి దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ నరసింహారావు, ఫార్మసిస్ట్ మూర్తి, స్టాఫ్ నర్స్ లక్ష్మి సీనియర్ అసిస్టెంట్ అరుణ, ఎఫ్ఎన్ఓ దేవయాని, రాజేశ్వరమ్మ, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అమర వీరులకు నివాళులు

విశాలాంధ్ర-కదిరి: వామపక్ష పార్టీలు సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో 2000 సంవత్సరంలో విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా పోరాటంలో మరణించిన అమరులకు అంబేద్కర్ సర్కిల్ నివాళులర్పించారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి కదిరప్ప, పట్టణ కార్యదర్శి లియాకత్ మాట్లాడుతూ 2000 సంవత్సరం ఆగస్టు 28న హైదరాబాద్ బషీర్బాగ్ లో అప్పటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యుత్ చార్జులు తగ్గించాలని పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్న పోరాటంలో నాయకులు కార్యకర్తలుపై పోలీసుల లాఠీచార్జి, కాల్పుల్లో కా"రామకృష్ణ,కా".విష్ణువర్ధన్ రెడ్డి,కా"బాలస్వామి మృతి చెంది 25 సంవత్సరాలు అయిందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై భారం పడకుండా తక్షణమే విద్యుత్ ఛార్జీలను డిమాండ్. చేశారు.స్మార్ట్ మీటర్లు తక్షణమే రద్దు చేసి రైతులకు ఉచిత కరెంటుతో పాటు పంట రుణాలు మాఫీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పవన్, హసాన్,మనోహర్ సిపిఎం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబ్జాన్,జగన్ నారాయణ పాల్గొన్నారు.

వినాయక చవితి సందర్భంగా అన్నదానం

విశాలాంధ్ర - కూడేరు : మండల పరిధిలోని కరుట్లపల్లి గ్రామంలో వినాయక చవితి పండుగ సందర్భంగా ఈడిగ కృష్ణవేణి మరియు ఆమె కుమారుడు జనసేన మండల ఉపాధ్యక్షుడు ఈడిగ సాయికుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఆనవాయితీగా జరిగింది. ఈ ఏడాది గత రెండు రోజులుగా స్థానిక ఆర్డీటి స్కూల్ దగ్గరలోని వినాయక మండపం ప్రాంగణంలో వారు గ్రామ పెద్దల సహకారంతో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం విశేషం. ప్రతిరోజు వందల మందికి అన్నదానం చేస్తున్న వారి కుటుంబ సభ్యులను స్థానిక ప్రజలు అభినందిస్తూ వారు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ప్రతిరోజు రాత్రిపూట ప్రాచీన సంస్కృతి సాంప్రదాయాల ను గుర్తుచేస్తూ చిన్న పిల్లలతో మరియు మహిళలతో ఆటల పోటీలు, మ్యాజిక్ షో, మిమిక్రీ, చిన్నారుల నృత్య ప్రదర్శన కార్యక్రమాలతో స్థానిక ప్రజలను రంజింప చేస్తున్నారు. అంబేద్కర్ వినాయక యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏటా వినాయక చవితికి స్థానిక ప్రజలు సహకారం మరువలేనిదని ఈ కార్యక్రమాన్ని ముప్పై సంవత్సరాలుగా చేస్తున్నామని భవిష్యత్తులో సైతం అందరి సహకారంతో ఇలాగే కొనసాగిస్తామని సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



విశాలాంధ్ర-కదిరి: ఆరోగ్యరీత్యా ఇబ్బందులు పడుతున్న సీఎం రిలీఫ్ ఫండ్ కింద 29మంది లబ్ధిదారులకు రూ.20లక్షల చెక్కులను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పంపిణీ చేశారు.గురువారం స్థానిక ఆర్ అండ్ బి కార్యాలయంలో చెక్కులు పంపిణీ అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా సామాజిక పెన్షన్ల పెంపు,తల్లికి వందనం పేరుతో ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ రూ.15వేలు, ఏడాదికి మూడు ఉంచిత గ్యాస్ సిలిండర్లు,స్త్రీశక్తి పేరుతో మహిళలకు ఉచిత ప్రయాణం వంటి సంక్షేమ పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు పెన్షన్ల ను కూటమి ప్రభుత్వం తొలగిస్తుందని దుష్ప్రచారం చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని ఆయన వారికి హితువు పలికారు. రీ వెరిఫికేషన్ ద్వారా అసలైన లబ్ధిదారుల ను గుర్తించి నిజమైన వారికి లబ్ధి చేకూర్చడమేనని తెలిపారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో సామరస్యంగా నిర్వహించాలి

విశాలాంధ్ర - శింగనమల : వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో సామరస్యంగా, ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, వినాయక మండపాల దగ్గర తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, సర్కిల్ ఇన్స్పెక్టర్ కౌలుట్లయ్య పేర్కొన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ శింగనమల, గార్లదిన్నె, నార్పల, మండలాల్లో వినాయక చవితి ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు నిర్ణయించిన షరతుల మేరకు అనుమతులు తీసుకొని భక్తి పరవశంతో సామరస్య పూర్వకంగా నిర్వహించుకోవాలని సూచించారు. వినాయకనిమజ్జన కార్యక్రమం సాయంకాలం 6గంటల లోపల పూర్తి చేసుకోవాలన్నారు. ఎలాంటి అల్లర్లకు పాల్పడిన కమిటీ నిర్వాహకులదే బాధ్యతని,చట్టాన్ని ధిక్కరించి ఎవరైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రత్యేక రక్షణ దళం కార్యాలయ భవనం కోసం స్థల పరిశీలన చేసిన జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర-అనంతపురం: అనంతపురం గ్రామీణ మండలంలోని ఉప్పరపల్లి గ్రామం సర్వే నెంబర్ 19-8 లోని 2.50 ఎకరాల భూమిని ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణ దళం (స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ 2) కార్యాలయ ఆఫీస్ బిల్డింగ్ మరియు చిన్న శిక్షణ కేంద్రం నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించేందుకు ప్రతిపాదించిన భూమిని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పరిశీలన చేశారు. గురువారం ఉప్పరపల్లి వద్ద ప్రతిపాదించిన సదరు భూమిని జెసి పరిశీలించి అన్ని వివరాలను ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవ నాయుడు, తహసీల్దార్ మోహన్ కుమార్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ అవార్డు గ్రహీత మోనాలిసాను సన్మానించిన నాయకులు

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉత్తమ జాతీయ అవార్డు గ్రహీత వజ్రకరూర్ సర్పంచ్ మోనాలిసా ను ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఎస్సీ ఎస్టీ ఫోరం వ్యవస్థాపకులు నేరమెట్ల ఎల్లన్న, బండారు కుల్లాయప్ప దళిత ప్రజా సంఘాల నాయకులు గురువారం వజ్రకరూరు మండల కేంద్రంలో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశంలోనే మన ప్రాంతానికి మన జాతి బిడ్డకు ఉత్తమ గ్రామ సర్పంచ్ అవార్డు రావడం జాతికే గర్వకారణం అన్నారు. ప్రతి ఒక్కరు మోనాలిసను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. మోనాలిసా ఒక మహిళ అయి ఉండి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ పలు సేవా కార్యక్రమాలు చేసి జాతీయస్థాయిలో గుర్తింపు పొందడం మనందరికీ గర్వకారణమని అభినందించారు. రాష్ట్ర నాయకులు బంగి ఓబుళపతి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బెంజిమెన్, ఎస్సీ,ఎస్టీ ఫోరం రాష్ట్ర నాయకులు మీనుగ రామాంజనేయులు,వన్నూరు స్వామి, రాజశేఖర్, రాజు గ్రంథాలయ అధికారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

డైరీలు పంపిణీ చేసిన మంత్రి సవితమ్మ

విశాలాంధ్ర-రొద్దం : శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం పెదమంతురు పంచాయతీ పి. రొప్పాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంత్రి సవితమ్మ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందచేస్తున్న మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. విద్యార్థులతో కలసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు అందరు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని మీకు ఏవైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు తెలియజేసిన మంత్రి సవితమ్మ. అనంతరం పాఠశాలలో 8, 9, 10వ తరగతి చదివే విద్యార్థులకు డైరీలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్కూల్ డైరీలు పంపిణీ చేసిన మంత్రి సవితమ్మ.. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ సమాజ సేవకోసం మా నాన్న పేరు మీద ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ స్థాపించామని ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవాకార్యక్రమాలు చేస్తున్నమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొవాలని పాఠశాలకు,తల్లిదండ్రులకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమరవీరులకు నివాళులు అర్పించిన నాయకులు

విశాలాంధ్ర - కొత్తచెరువు : బషీరాబాద్ విద్యుత్ అమరవీరులకు సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. బీసీ కాలనీలో గతంలో విద్యుత్ పోరాటంలో అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి, వారి చిత్రపటాలకు పూలమానులు వేసి నివాళులర్పించారు. వారి వర్ధంతి సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి ముత్యాలు, మాట్లాడుతూ సిఐటియు ఆధ్వర్యంలో గతంలో విద్యుత్ ఛార్జీల పైన భారీ ఎత్తున పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు ఈ ఉద్యమంలోనే వీరు అమరులైనరన్నారు కావున ప్రతి ఒక్కరు వీరనే ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఇప్పుడు పెంచిన విద్యుత్ చార్జీలను ప్రభుత్వం తక్షణమే తగ్గించి. స్మార్ట్ మీటర్ల విధానానికి స్వస్తి పలకాలి అన్నారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ప్రాంతీయ కార్యదర్శి బాల అంజి, శ్రావణి, శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

లే ఔట్ రెగ్యులరైజేషన్‌ను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - హిందూపురం : లే ఔట్ రెగ్యులరైజేషన్ (ఎస్ఆర్ఎస్) స్కీమును సద్వినియోగం చేసుకోవాలని కిరికెట్ వన్ పంచాయతీ కార్యదర్శి యన్.నారాయణ తెలిపారు. అనుమతి లేకుండా మండల కేంద్రంలో మలంతలోని ఇతర ప్రాంతాలలో లే ఔట్ వేసి ఇంటి స్థలాలను విక్రయించేవారు. ఈ ఎల్ఆర్ఎస్ పథకాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. 26-7-2025 నుండి 25-10-25 లోపు రెగ్యులరైజేషన్ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎకరా లేఔట్ వేస్తే అందులో 10 సెంట్లును విడవాల్సి ఉంది. అది లేకుండా అను మతి లేకుండా లేఔట్ వేస్తే, అటువంటి వారికి ఇబ్బందులు తప్పవని అనాథరైజ్డ్‌గా లే ఓట్లు వేస్తే వారికి ఇబ్బందులు తప్పవని రెగ్యులరైజేషన్ చేసుకునే ఎడల 14 శాతం టాక్సు లే ఓట్లు వేసినవారు చెల్లించావలసి ఉంటుందని, అదే రెగ్యులరైజేషన్ చేసుకుంటే ఏడు శాతం టాక్స్ చెల్లిస్తే చాలన్నారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి యన్.నారాయణ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర - పెనుకొండ : నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని మంత్రి సవితమ్మ తెలిపారు. నియోజకవర్గంలోని రొద్దం మండలం చిన్న మంతూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్ వడ్డే వెంకటేష్ కుమారుడు సాయి కళ్యాణ్, బీటెక్ చదువుతున్నారు. తీవ్ర అనారోగ్య బారిన పడి ఆసుపత్రిలో చికిత్స కోసం దాదాపు 20 లక్షలకు పైగా ఖర్చు అయ్యింది. అనంతరం మరో శస్త్ర చికిత్స కోసం ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతుండటం సీఎం సహాయ నిధి నుంచి 5,32,000 రూపాయలు చెక్కును మంత్రి సవితమ్మ మంజూరు చేపించారు. అదేవిధంగా మంత్రి సవితమ్మ గారితో పాటు దాతల ద్వారా 2,25,000 వేల రూపాయల నగదును బాధిత కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గురువారం రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత అందజేశారు,ఈ కార్యక్రమంలో పలువురుకూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.